



టైమ్స్
E-Magazine from T-SAT NETWORK
జూన్ 2026
Vol. VIII, Issue 28

## SPECIAL LIVES




























టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్ళీ మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK



TSAT.TV
JUNE 2026
Vol. VIII, Issue 28
http:softnet.telangana.gov.in

## ఇ-మ్యాగజైన్



“ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మరణాలు పొగాకు ఉత్పత్తుల వాడకం వల్లనే సంభవిస్తున్నాయి. ఇది మాదక ద్రవ్యాల కన్నా ప్రమాదకరమైనది. ఆరోగ్య నివేదికల ప్రకారం పొగాకు సంబంధిత వ్యాధులతో ప్రతి సంవత్సరం 8 మిలియన్ల కంటే ఎక్కువ మంది మరణిస్తున్నారు. ఒక్క సిగరెట్ పొగలో 4000 రకాల రసాయనాలలో 250 రకాలు విషపూరితమైనవి కాగా 43 రకాలు క్యాన్సర్ కారకాలు ఉంటాయి. అందులో ప్రధానమైనది నికోటిన్. ముఖ్యంగా ప్రపంచంలోని చాలా దేశాలు ప్రజారోగ్యం, వైద్య, నీటి సరఫరా, పరిశుభ్రతలకు వెచ్చిస్తున్న మొత్తం కంటే పొగాకు కారణంగా వ్యాధులకు గురవుతున్న వ్యక్తుల వైద్యం కోసం పెడుతున్న ఖర్చే ఎక్కువట. ఈ నేపథ్యంలో పొగాకు వ్యసనం వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించడానికి పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ప్రతీ ఏటా మే 31న పాటిస్తున్నారు. ప్రపంచవ్యాప్త పొగాకు మహమ్మారిని ఎదుర్కొనే ప్రయత్నాలలో భాగంగా ఈ దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ 1987లో ప్రారంభించింది. 2026లో “ఆకర్షణను బట్టబయలు చేయడం, నికోటిన్, పొగాకు వ్యసనాన్ని ఎదుర్కోవడం” అనే నినాదంతో వాటి వినియోగాన్ని తగ్గించడం, వాటి వలన కలిగే ఆరోగ్య ప్రమాదాల గురించి అవగాహన కల్పిస్తున్నారు. పొగాకు ప్రియులూ తస్మాత్ జాగ్రత్త!

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*

♦ నూతన డిప్లొమా పాలిటెక్నిక్ ప్రోగ్రామ్స్ పాఠ్యప్రణాళిక
♦ వృత్తిపరమైన అప్రెంటిస్‌షిప్ డిగ్రీ ప్రోగ్రామ్స్: ప్రత్యక్ష కార్యక్రమం
♦ ఎప్‌సెట్ 2026 ద్వితీయ ర్యాంకర్ అన్షుల్ తో ముఖాముఖి
♦ పాలీసెట్ 2026 ప్రథమ ర్యాంకర్స్ తో ప్రత్యక్ష కార్యక్రమం
♦ ప్రపంచ పోషకాహార దినోత్సవం: టి-సాట్ ప్రత్యేక అవగాహన
♦ నృత్య కళాకారులు డాక్టర్ కళాకృష్ణతో ముఖాముఖి
♦ టి-సాట్ ఆధ్వర్యంలో టీజీ టెట్ శిక్షణా తరగతులు
♦ నీట్ 2026 పోటీ పరీక్షలు: ప్రత్యేక గైడెన్స్ పాఠాలు
♦ జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ డిజిటల్ కంటెంట్
♦ ఔత్సాహిక అభ్యర్థులకు ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం
♦ ఆరోగ్యమిత్ర: మహిళల్లో క్యాన్సర్లు పెరుగుతున్నాయా?
♦ మనోమిత్ర: ఆన్‌లైన్ రిలేషన్‌షిప్స్...యువతకు వరమా? శాపమా?
♦ రైతుమిత్ర: పచ్చిరొట్ట ఎరువులు – ఉపయోగాలు
♦ టి-సాట్ నెట్వర్క్ వచ్చే వారం కార్యక్రమాల సమాచారం

### నూతన డిప్లొమా పాలిటెక్నిక్ ప్రోగ్రామ్స్ పాఠ్యప్రణాళిక




డిగ్రీ పట్టాతో పాటు ఉద్యోగం కూడా లభించేలా అద్భుతమైన అవకాశాలను ఎంబెడెడ్ కోర్సులు కల్పిస్తాయని సీసీఈ అండ్ సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ ఎ. శ్రీదేవసేన, ఐఎఎస్ అన్నారు. టి-సాట్ వేదికగా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల పాఠ్య ప్రణాళిక అనే అంశంపై జరిగిన ప్రత్యక్ష కార్యక్రమంలో కమీషనర్ మాట్లాడుతూ సీసీఈ ఏర్పాటు చేసిన దోస్త్ యాప్ లో ఎంబెడెడ్ కోర్సుల గురించి తెలుసుకోవచ్చన్నారు.

## TG TET

ఉపాధ్యాయ అర్హత పరీక్ష రెండవ విడతలో జూన్ నెలలో 15 నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. టీజీ టెట్...

Continued on page 03

## NEET

ఉపాధ్యాయ అర్హత పరీక్ష రెండవ విడతలో జూన్ నెలలో 15 నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. టీజీ టెట్...

Continued on page 05

## GENREAL STUDIES

ఉపాధ్యాయ అర్హత పరీక్ష రెండవ విడతలో జూన్ నెలలో 15 నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. టీజీ టెట్...

Continued on Page 06

## AROGYA MITHRA

ఒకప్పుడు 60 ఏళ్ళకు పైబడిన వారిలో క్యాన్సర్లు చూస్తే ఇప్పుడు 30 నుంచి 50 మధ్య వయసున్న వారు క్యాన్సర్ వ్యాధికి గురవడం...

Continued on page 10

## RAITHUMITHRA

అధిక మొత్తంలో రైతులు రసాయన ఎరువులు వాడడం ద్వారా భూముల్లో సారాంశం తగ్గి ఖర్చు విపరీతంగా పెరుగుతుందని వ్యవసా...

Continued on page 12

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

అలాగే పదవ తరగతి విద్యార్థులకు పాలిటెక్నిక్ కాలేజీలలో డిప్లొమా స్థాయిలో ఉద్యోగ అవకాశాలను అందించే కోర్సులను అందిస్తున్నామన్నారు. సీఈటీఎస్ అడ్మిషన్ ఆఫీసర్ బి. శ్రీనివాస్ పాలిటెక్నిక్ అడ్మిషన్ వివరాలు చెబుతూ మే నెల 27 నుండి అడ్మిషన్ ప్రక్రియ మొదలైందన్నారు. సాంకేతిక విద్యా శాఖ డిప్యూటీ డైరక్టర్ జి. గిరిబాబు విద్యార్థులకు స్టైఫండ్ లభించేలా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. క్యాంపస్ ప్లేస్మెంట్స్ కూడా జరుగుతున్నాయని అన్నారు. సెక్రటరీ ఎ. పుల్లయ్య మాట్లాడుతూ 39 విద్యాధికులతో ఏర్పాటు చేసిన కోర్ కమిటీ నిర్దేశించిన విధివిధానాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళిక రూపొందించామన్నారు. సీసీఈ అసిస్టెంట్ డైరక్టర్ బి. వెంకటేశ్వర్లు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

## వృత్తిపరమైన అప్రెంటిస్‌షిప్ డిగ్రీ ప్రోగ్రామ్స్: ప్రత్యక్ష కార్యక్రమం



ఈ సంవత్సరం వినూత్నమైన కోర్సులను ప్రభుత్వ కళాశాలలో ప్రవేశపెట్టడం జరిగిందని సీసీఈ, జాయింట్ డైరక్టర్ పి. బాలభాస్కర్ అన్నారు. కమీషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో టి-సాట్ వేదికగా వృత్తిపరమైన అప్రెంటిస్‌షిప్ డిగ్రీ ప్రోగ్రామ్స్ అంశంపై జరిగిన ప్రత్యక్ష కార్యక్రమంలో బాలభాస్కర్ మాట్లాడుతూ పరిశ్రమలు, విద్యా సంస్థల సమన్వయంతో విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించాలనే దిశగా, ప్రభుత్వ పాలసీలను అనుసరించి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఎంబెడెడ్ కోర్సులను రూపొందించామని అన్నారు. అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ పి. రాజేంద్రప్రసాద్ గతంలో వున్న 13 కోర్సులకు అదనంగా ఈ విద్యాసంవత్సరంలో 11 కోర్సులను ప్రవేశపెట్టామన్నారు. మొత్తం 152 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 97 కళాశాలల్లో లభించే మౌలిక సదుపాయాలకు అనుగుణంగా సుమారు 24 ఎంబెడెడ్ కోర్సులను ప్రారంభించామన్నారు. అకడమిక్ ఆఫీసర్ డా. డి. పుష్ప రెగ్యులర్ డిగ్రీ కోర్సుల కంటే ఎంబెడెడ్ కోర్సులలో శిక్షణ తీసుకోవడం వలన ఉద్యోగం చేసే చోట పనితీరుతో పాటు వృత్తిపరమైన స్వీయ అనుభవాలను నేర్చుకోగలుగుతారని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని సీసీఈ అసిస్టెంట్ డైరక్టర్ బి. వెంకటేశ్వరులు సమన్వయం చేశారు.

## ఎప్‌సెట్ 2026 ద్వితీయ ర్యాంకర్, అడ్వాన్స్డ్ 88 ర్యాంకర్ అన్షుల్

ప్రతిభ ఉన్నంతమాత్రాన సరిపోదు. సాధనతో పాటు నిరంతర కృషి, పట్టుదల అవసరం. ఆత్మవిశ్వాసంతో కష్టపడే తత్త్వం కావాలి. ఎన్ని అవరోధాలు ఎదురైనా “లక్ష్యమే” నా ధ్యేయం అనే నినాదంతో ముందుకు సాగాలి. ఏది సిద్ధించాలన్నా, నెరవేరాలన్నా “సాధన” చాలా అవసరం. అలాంటి సాధనతోనే జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ ఎప్‌సెట్ 2026లో ఇంజనీరింగ్ విభాగంలో ద్వితీయ ర్యాంకును సాధించారు బేజుగామ అన్షుల్. టి-సాట్ ఆధ్వర్యంలో జరిగిన “ఎఛీవర్స్ వాయిస్” ప్రత్యక్ష కార్యక్రమంలో అన్షుల్ తన విజయానికి గల అవకాశాలను ఎలా మలచుకున్నారో వివరించారు. అన్షుల్ తల్లిదండ్రులు నాగజ్యోతి, రామేశ్వర్ లు ఎప్సెట్ లో రెండవ ర్యాంకు సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## పాలీసెట్ 2026 ప్రథమ ర్యాంకర్స్ తో ప్రత్యక్ష కార్యక్రమం



తెలంగాణ పాలీసెట్ 2026 లో ప్రథమ ర్యాంకు సాధించిన రుద్రోజు సాజన్, దూరెడ్డి వన్మయ్ రెడ్డి లతో టి-సాట్ ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమాన్ని ప్రసారం చేసింది. ఆ సందర్భంగా సాజన్ మాట్లాడుతూ తనకు వంద లోపు ర్యాంకు వస్తుందని అనుకున్నానని, కాని ఏకంగా మొదటి ర్యాంకు వస్తుందని ఊహించలేదని అన్నారు. వన్మయ్ మాట్లాడుతూ రిజల్ట్స్ వస్తున్నాయని కొంత ఉద్రిక్తతకు లోనయ్యానని, అందులో ప్రథమ ర్యాంకు సాధించడంతో ఉపశమనం లభించిందని అన్నారు. తమ స్కూల్స్ లో తోటి విద్యార్థులు, టీచర్స్ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అభినందించారని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే క్రమశిక్షణ, నిలకడతో రాణించాలని ఉపాధ్యాయులు తమలో ప్రేరణ కలిగించారన్నారు. కార్యక్రమంలో సాజన్ తండ్రి, వన్మయ్ రెడ్డి మాతృమూర్తి పాల్గొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ప్రపంచ పోషకాహార దినోత్సవం: టి-సాట్ ప్రత్యేక అవగాహన



మే 28న జరుపుకున్న ప్రపంచ పోషకాహార దినోత్సవం సందర్భంగా “జంక్ ఫుడ్ యుగంలో పోషకాహారం ప్రాముఖ్యత” అనే అంశంపై టి-సాట్ ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమాన్ని ప్రసారం చేసింది. కార్యక్రమంలో బెల్లంపల్లి, కృషి విజ్ఞాన కేంద్రం, ఫుడ్ అండ్ న్యూట్రిషన్ సైంటిస్ట్ డా. ప్రియ సుగంధి గడ్డం మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ఉద్దేశ్యమని అన్నారు. ముఖ్యంగా పోషకాహార లోపాలు ఏమైనా ఉన్నాయా, వాటిని ఏవిధంగా అధిగమించుకోవాలి మొదలైన విషయాలను సమగ్రంగా వివరించారు. పోషకాహారం ఏవిధంగా తీసుకోవాలి, ఎలాంటి చర్యలు చేపడితే పోషకాహారం అందరికీ లభ్యమవుతుంది అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు ఉమ్మడి పోషకాహార చర్యలను చేపడుతున్నాయి అని పేర్కొన్నారు. శక్తి, మాంసకృత్తులు, సరైనంతమేరకు క్రొవ్వు, విటమిన్, మినరల్స్ ఉన్న పదార్థాలు, పళ్ళు, కూరగాయలు తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటామని అన్నారు.

## నృత్య కళాకారులు డాక్టర్ కళాకృష్ణతో ముఖాముఖి

తెలుగు సాంప్రదాయ నృత్యాలైన పేరిణి, ఆంధ్రనాట్యాలకు విశేష సేవలందించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరుప్రఖ్యాతులు సంపాదించిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన నాట్య కళాకారులు డాక్టర్ కళాకృష్ణతో ముఖాముఖి కార్యక్రమాన్ని టి-సాట్ ఈ ఆదివారం ప్రసారం చేసింది. ఈయన “నవజనార్ధన పారిజాతం” అనే నృత్యరూపకం చేయడం ద్వారా మంచి పేరు గడించారు. అంతేకాదు, సత్యభామ పాత్రలో అపూర్వమైన అభినయానికి మెచ్చి కళాభిమానులు కళాకృష్ణను “అభినవ సత్యభామ” గా ప్రశంసిస్తారు. హరిహర్ నృత్యనికేతన్ స్థాపించి ఎంతోమంది శిష్య, ప్రశిష్యులను తీర్చిదిద్దారు. కొన్ని వేల నృత్య ప్రదర్శనలు ఇచ్చి ఖండాంతరాలకు కూచిపూడి గొప్పతనాన్ని వ్యాపింపచేశారు. నంది అవార్డు, జాతీయ సంగీత్, నాటక అకాడమీ పురస్కారాలను, కళారత్న హంస అవార్డు అందుకున్న కళాకృష్ణ గురించి మరిన్ని విశేషాలను తెలుసుకోవాలంటే టి-సాట్ స్ఫూర్తి కార్యక్రమాన్ని వీక్షించండి.




## టి-సాట్ ఆధ్వర్యంలో టీజీ టెట్ శిక్షణా తరగతులు




ఉపాధ్యాయ అర్హత పరీక్ష రెండవ విడతలో జూన్ నెలలో 15 నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. టీజీ టెట్ పరీక్షను దృష్టిలో పెట్టుకుని టి-సాట్ నిపుణుల ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన కార్యక్రమాలను ప్రతీరోజూ ప్రసారం చేస్తున్నది. ఈ వారం ప్రసారం చేసిన అవగాహన తరగతులలో ఇంగ్లీష్ పేపర్ - 1, ఫిజిక్స్ పేపర్ - 2, శిశు వికాసాభివృద్ధి పేపర్ - 1&2, తెలుగు పేపర్ - 2 పాఠ్యాంశాలను పరీక్షల కోణంలో నిపుణులు విశదీకపరిచారు. అభ్యర్థులు తమకు అనుకూలమైన సమయంలో వీక్షించేందుకు వీలుగా టి-సాట్ కార్యక్రమాలను యూట్యూబ్, ఇతర్ యాప్ లలో నిక్షిప్తం చేయడం జరిగింది.

| TG TET |
| --- |
| TG TET 2026 - PAPER - I \| English - Parts of Speech (Part-3) \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Physics - Mechanics \| T-SAT |
| TG TET 2026 - PAPER - I & II \| Child Development Pedagogy : Memory - Forget \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు : వాక్యాలు \| T-SAT |
| TG TET 2026 - PAPER - I \| English - Conjunctions \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Physics: Mechanics - Rotatory Motion \| T-SAT |

“నిజంగా నిశ్శబ్దం లేదు. పదాలు, భాషలు, జ్ఞానం అన్నీ జ్ఞాపకాల్లోనూ శబ్దాలు కలిగి ఉంటాయి” - డెజన్ స్టోజనోవిక్

Continuation...

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# TG TET


| |
|---|
| TG TET 2026 - PAPER-II \| Physics: Mechanics - Rotatory Motion \| T-SAT |
| TG TET 2026 - PAPER - I & II \| Child Development Pedagogy: Right to Information ACT-2009, NEP-2005 |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు : వాక్యాలు, లింగాలు, వచనాలు \| T-SAT |
| TG TET 2026 - PAPER - I \| English - Precis Writing \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Physics : Friction \| T-SAT |
| TG TET 2026 - PAPER - I & II \| Child Development Pedagogy : Child Rights, NCF-2005 \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు : ఛందస్సు \| T-SAT |
| TG TET 2026 - PAPER - I \| English - Letter Writing Format And Types \| T-SAT |
| TG TET 2026 - PAPER-I \| Maths : Algebra (Part-1) \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Social : Modati Prapancha Yuddam 1914 - 1918 \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు : ప్రక్రియలు \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| English - Perspectives Of Languages \| T-SAT |
| TG TET 2026 - PAPER-I \| Maths : Algebra (Part-2) \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Social : Aardhika Mandhyam \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు : తెలంగాణ కవులు (పార్ట్-1) \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| English - Theories Of Language Learning \| T-SAT |
| TG TET 2026 - PAPER-I \| Maths : Geometry (Part-1) \| T-SAT |
| TG TET 2026 - PAPER-II \| Social : Social Pedagogy \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు : తెలంగాణ కవులు (పార్ట్-2) \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| English Pedagogy - The Phonetics of English Language \| T-SAT |
| TG TET 2026 - PAPER-I \| Maths : Geometry (Part-2) \| T-SAT |
| TG TET 2026- PAPER-II \| Social: Diversity on the Earth- Map, Scale, Types of Maps, Evolution of Maps |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు : బోధన పద్ధతులు - భాష - వివిధ భావనలు \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## చరిత్రలో ఈ రోజు మే 25

- ఆఫ్రికా డే – ఆఫ్రికన్ యూనిటీ ఫౌండేషన్ డే సంస్థ – 1963
- అర్జెంటీనా జాతీయ దినోత్సవం – 1810
- జోర్డాన్ స్వాతంత్ర్య దినం – 1946
- స్వాతంత్ర్య సమరయోధుడు. తెలుగు, కన్నడ పండితుడు, మరియు కవి కల్లూరు సుబ్బారావు జననం – 1897
- బెంగాలీ కవి, సంగీతకారుడు, విప్లవకారుడు, ఉద్యమకారుడు ఖాజీ నజ్రుల్ ఇస్లాం జననం – 1899
- కె. రామకృష్ణ పిళ్ళై జన్మదినం (స్వదేశభిమణి వార్తాపత్రిక సంపాదకుడు) – 1878
- 14 సంవత్సరాల అతి పిన్న వయస్సులోనే ఎవరెస్ట్ అధిరోహించిన బాలికగా రికార్డు సృష్టించిన తెలంగాణ బాలిక మాలవత్ పూర్ణ – 2014
- భారతీయ సినీ నటుడు, నిర్మాత సునీల్ దత్ మరణం – 2005
- భారత స్వాతంత్ర్యోద్యమ కారుడు రాస్ బిహారి బోస్ జననం – 1886

## నీట్ 2026 పోటీ పరీక్షలు: ప్రత్యేక గైడెన్స్ పాఠాలు




దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికి గాను జరుగుతున్న పరీక్షలు రద్దైన కోణంలో తిరిగి వాటిని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నీట్ పరీక్షలు జూన్ 21, 2026న నిర్వహిస్తున్నారు. వీటిని ఉద్దేశించి టి-సాట్ నెట్వర్క్ డిజిటల్ కంటెంట్ ను నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రసారం చేస్తున్నది. అందులో భాగంగా ఈ వారం ఫిజిక్స్ అంశంలో హీట్ అండ్ థెర్మోడైనమిక్స్, కరెంట్ ఎలక్ట్రిసిటీ, ఎలెక్ట్రోమ్యాగ్నటిక్ ఇండక్షన్, ప్లాంట్ ఫిజియాలజీలో ట్రాన్స్పోర్ట్ ఇన్ ప్లాంట్స్ పాఠాలు ప్రసారం అయ్యాయి. కెమిస్ట్రీలో భాగంగా థెర్మోడైనమిక్స్, కెమికల్ ఈక్విలిబ్రియమ్, రీడాక్స్ రియాక్షన్స్, ఎలెక్ట్రో కెమిస్ట్రీ అంశాలను నిపుణులు సోదాహరణంగా వివరించారు.

| NEET |
|---|
| NEET - 2026 \| Physics - Heat & Thermodynamics (Part-3) \| T-SAT |
| NEET - 2026 \| Chemistry - Thermodynamics (Part-3) \| T-SAT |
| NEET - 2026 \| Physics - Heat & Thermodynamics (Part-4) \| T-SAT |
| NEET - 2026 \| Chemistry - Thermodynamics (Part-4) \| T-SAT |
| NEET - 2026 \| Physics - Heat & Thermodynamics (Part-5) \| T-SAT |
| NEET - 2026 \| Chemistry - Chemical Equilibrium (Part-1) \| T-SAT |
| NEET - 2026 \| Physics - Heat & Thermodynamics (Part-6) \| T-SAT |

"జ్ఞానం ఆత్మ యొక్క ఆహారం" - ప్లేటో


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

| NEET |
|---|
| NEET - 2026 \| Chemistry - Chemical Equilibrium (Part-2) \| T-SAT |
| NEET - 2026 \| Physics - Current Electricity \| T-SAT |
| NEET - 2026 \| Chemistry - Chemical Equilibrium (Part-3) \| T-SAT |
| NEET - 2026 \| Physics - Electromagnetic Induction (Part-1) \| T-SAT |
| NEET - 2026 \| Chemistry - Redox Reactions \| T-SAT |
| NEET - 2026 \| Physics - Electromagnetic Induction (Part-2) \| T-SAT |
| NEET - 2026 \| Chemistry - Electro Chemistry (Part-1) \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు మే 26

- భారత సామాజిక సంస్కర్త రఘుపతి వెంకటరత్నం నాయుడు మరణం – 1939
- రామ్ గణేష్ గడ్కరీ (కవి) జయంతి – 1885
- సబిత ఇంద్రారెడ్డి ఆంధ్రప్రదేశ్ మొదటి మహిళా హోంమంత్రి అయ్యారు – 2009
- భారత దేశ 15 వ ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం – 2014
- భారత రాజకీయవేత్త, మహారాష్ట్ర మాజీ సిఎం విలాస్‌రావు దేశ్‌ముఖ్ జననం – 1945
- ప్రముఖ భారత ఆధ్యాత్మిక వేత్త గణపతి సచ్చిదానంద స్వామి పుట్టినరోజు – 1942
- మొట్టమొదట వికీపీడియా ను అభివృద్ధి చేసిన అమెరికన్ కంప్యూటర్ ప్రోగ్రామర్ వార్డ్ కన్నింగ్‌హమ్ పుట్టినరోజు – 1949

## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ డిజిటల్ కంటెంట్




పరీక్ష ఏదైనా వాటికి సంబంధించిన సిలబస్ ఆధారంగా అవగాహన కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేయటంలో టి-సాట్ నెట్వర్క్ ముందుంటుంది. అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నిపుణుల ఆధ్వర్యంలో ప్రధానంగా పరీక్షల కోణంలో రూపొందించి ప్రసారం చేస్తుంది టి-సాట్. ఈ వారం ప్రసారాలలో తెలంగాణ జాగ్రఫీలో భాగంగా వ్యవసాయం అండ్ అనుబంధ రంగాలు, నీటిపారుదల, మినరల్స్, పరిశ్రమలు మొదలైన అంశాలు ప్రసారమవగా, సైన్స్ అండ్ టెక్నాలజీలో ఫ్లూయిడ్ మెకానిక్స్, గ్రావిటేషన్, నానో టెక్నాలజీ వంటి అంశాలను నిపుణులు బోధించారు. సామాజిక వెలి పాఠ్యాంశంలో దివ్యాంగులు, వృద్ధులు, జొగినీ, దేవదాశి వ్యవస్థ వంటి పాఠాలు, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో టైమ్ అండ్ డిస్టేన్స్, ట్రైన్స్, బోట్స్ అండ్ స్ట్రీమ్స్, గేమ్స్ అండ్ రేసెస్ మొదలైన పాఠ్యాంశాలను నిపుణులు బోధించడం జరిగింది.

“నిపుణుడు అంటే తన అధ్యయనాంశంలో చేసిన తప్పులను ఎలా నివారించాలో తెలిసిన వ్యక్తి” - వెర్నర్ హైసెన్‌బర్గ్

All Rights Reserved, Copyrights ©2019 by SoFTNET

# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS


| |
|---|
| Telangana Geography - తెలంగాణ వన్య మృగ సంరక్షణ \| General Studies for All CE \| T-SAT |
| Physical Science - Fluid Mechanics (ప్రవాహి యాంత్రిక శాస్త్రం) (Part-1) \|\| GS for All CE \|\| T-SAT |
| Social Exclusion - Children (Part - 2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Works and Wages (Part-3) \| GS for All Competitive Exams |
| Physical Science - Fluid Mechanics (ప్రవాహి యాంత్రిక శాస్త్రం) (Part-2) \|\| GS for All CE \|\| T-SAT |
| Telangana Geography - వ్యవసాయ మరియు అనుబంధ రంగాలు (పార్ట్-1) \| General Studies for All CE \| T-SAT |
| Social Exclusion - Disabled (దివ్యాంగులు) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Time And Distance (Part-1) \| GS for All Competitive Exams |
| Indian Geography - Agriculture (వ్యవసాయం) (Part-2) \| General Studies for All Competitive Exams |
| Quantitative Aptitude - Arithmetic - Time And Distance (Part-2) \| GS for All Competitive Exams |
| Physical Science - Gravitation (గురుత్వాకర్షణ) (Part-1) \|\| GS for All CE \|\| T-SAT |
| Social Exclusion - Old Aged (వృద్ధులు) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Physical Science - Gravitation (గురుత్వాకర్షణ) (Part-2) \|\| GS for All CE \|\| T-SAT |
| Telangana Geography - తెలంగాణ నీటిపారుదల (పార్ట్-1) \| General Studies for All CE \| T-SAT |
| Social Exclusion - జోగిని / దేవదాసి (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Trains (Part-1) \|\| GS for All Competitive Exams \|\| T-SAT |
| Telangana Geography - తెలంగాణ నీటిపారుదల (పార్ట్-2) \| General Studies for All CE \| T-SAT |
| Social Exclusion - జోగిని / దేవదాసి (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Trains (Part-2) \|\| General Studies for All Competitive Exams |
| General Science - Science & Technology - Nano Technology (సూక్ష్మ సాంకేతికత) \| GS for All CE \| T-SAT |
| Telangana Geography - Minerals (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General Science - Science & Technology - Robotics (రోబోటిక్స్) (Part-1) \| General Studies for All CE |
| Social Exclusion - Bonded Labour (వెట్టి చాకిరి) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic - Boats and Streams \|\| General Studies for All Competitive Exams |
| Telangana Geography - Minerals (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General Science - Science & Technology - Robotics (రోబోటిక్స్) (Part-2) \| General Studies for All CE |
| Social Exclusion - Fluorosis (ఫ్లోరోసిస్) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Quantitative Aptitude - Arithmetic : Games - Races (ఆటలు - పందెములు) \|\| General Studies for All CE |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## చరిత్రలో ఈ రోజు మే 27

- మినూ మసాని మరణం (భారత రాజకీయవేత్త, జర్నలిస్ట్) – 1998
- భారత దేశపు ప్రథమప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ మరణం – 1964
- భారత దేశ ప్రముఖ సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు మరణం – 1919
- భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు రవిశాస్త్రి పుట్టినరోజు – 1962
- భారత తాత్కాలిక ప్రధానమంత్రి గా గుల్జారీ లాల్ నందా నియామకం – 1964
- మలయాలకవి, సినీ గేయకర్త ఒ.ఎన్.వి.కురుప్ జననం – 1931
- తెలుగు సినిమా నటి అంకిత (రస్నా బేబీ) పుట్టినరోజు – 1982

## కరంట్ అఫైర్స్: మార్చ్ 2026 జాతీయ అంశాలు




పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు, వర్తమాన వ్యవహారాలు తెలుసుకోగోరే విద్యార్థులకు కరంట్ అఫైర్స్ కార్యక్రమాన్ని టి-సాట్ ప్రసారం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా మాసాలలో వచ్చే తేదీల విశేషాలు, జాతీయ, అంతర్జాతీయ వర్తమాన అంశాలపై అభ్యర్థులకు అవగాహన కల్పిస్తోంది. ఈ వారం మార్చ్-2026 నెలకు సంబంధించిన జాతీయ అంశాలను అందించింది. ఇందులో వరల్డ్ హేపీనెస్ రిపోర్ట్ 2026, అంతర్జాతీయ భద్రతా మండలిలో ఇటీవల వివిధ దేశాలు చేసిన తీర్మాణం విశేషాలు వివరించారు. నెల్లూరులో షిప్ ఉత్పత్తి కర్మాగారం, దేవాన్ ఐలాండ్ లో మార్స్ గ్రహానికి సంబంధించిన పరిశోధనల వివరాలు, ఆధార్ సేవలను మరింత పటిష్ఠం చేయడానికి యుఐడిఎఐ చేపట్టిన భద్రతా చర్యల గురించి వివరించడం జరిగింది. ఇంకా యోగా 365 కాంపెయిన్ లాంచ్, ఇండియా ఆతిధ్యమిస్తున్న 2028 వరల్డ్ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ వివరాలను తెలుసుకోవచ్చు.

## చరిత్రలో ఈ రోజు మే 28

- ఇథియోపియా జాతీయ దినం
- పాకిస్తాన్ చాగై కొండలలో 5 అణు పేలుళ్లను నిర్వహించింది – 1998
- పత్రికా సంపాదకుడు, పరిశోధకుడు, క్రియాశీల ఉద్యమకారుడు సురవరం ప్రతాపరెడ్డి జననం – 1896
- తెలుగు ప్రజల ఆత్మగౌరవ దినం (ఎన్‌టి రామారావు జన్మదినం)
- వరంగల్ మహబూబాబాద్‌లో మనుకోట సంఘటన, వైయస్ జగన్ ఒదార్పు యాత్రపై దాడి – 2010
- వీర్ సావర్కర్ జన్మదినం (విప్లవాత్మక స్వాతంత్ర్య సమరయోధుడు) – 1883
- జానపద బ్రహ్మ' అని పేరు పొందిన తెలుగు సినిమా దర్శకులు మరియు నిర్మాత బి.విఠలాచార్య మరణం – 1999
- సుమారు 240 సంవత్సరాల రాచరిక పాలన తరువాత నేపాల్ గణతంత్ర రాజ్యంగా అవతరించింది – 2008

“జ్ఞానం మనలను బానిసలుగా చేస్తుంది. దానిని అనుసరించినవారికి ఒక చోట దాస్యులవాల్సిందే” - జార్జెస్ బాటైల్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# ఔత్సాహిక అభ్యర్థులకు ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం

## ఉద్యోగాలు :

- రైల్ టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో ప్రాజెక్ట్ డైరెక్టర్, నెట్ వర్క్ స్పెషలిస్ట్, నెట్ వర్క్ అడ్మిన్, నెట్ వర్క్ ఇంజినీర్, సర్వర్ అడ్మిన్ తదితర పోస్టులు
- మినీరత్న కంపెనీ ఎడిసిల్ (ఇండియా) లిమిటెడ్ లో అక్యుపేషనల్ థెరపిస్ట్, ఫిజియో థెరపిస్ట్, స్పీచ్ థెరపిస్ట్, స్పెషల్ ఎడ్యుకేటర్ తదితర పోస్టులు
- సమ్మక్క, సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో బీటెక్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), బీఎస్సీ (ఆనర్స్), ఎంఏ ప్రవేశాలు, ఈమెయిల్: admissions@ssctu.ac.in
- ఇండియన్ ఆర్మీ(10+2) టెక్నికల్ ఎంట్రీ స్కీమ్ లో వివిధ పోస్టులు
- స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ లో సీజీఎల్ఈ పోస్టులు
- కోల్ కతా – బామర్ లారీ అండ్ కో లిమిటెడ్ లో ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ పోస్టులు
- న్యూడిల్లీ – నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లో యంగ్ ప్రొఫెషనల్స్ పోస్టులు
- పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ లో అప్రెంటిస్ పోస్టులు
- రాష్ట్రీయ రక్షా యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రిన్సిపల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టులు
- న్యూడిల్లీ – బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ లో స్టోర్ కీపర్ టెక్నికల్, ఆపరేటర్ కమ్యూనికేషన్, ఎలక్ట్రీషియన్ తదితర
- న్యూడిల్లీ - సాగర్ మాల ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ లో గ్రేడ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు
- న్యూడిల్లీ – ఎడిసిల్(ఇండియా)లిమిటెడ్ లో ఆక్యుపేషనల్ థెరపిస్ట్, సైకాలజిస్ట్, స్పెషల్ ఎడ్యుకేటర్ తదితర పోస్టులు
- మద్రాస్ – న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో అప్రెంటిస్(ట్రేడ్ అప్రెంటిస్, డిప్లొమా అప్రెంటిస్, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్) పోస్టులు
- భువనేశ్వర్ ఐసీఎంఆర్ – నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ రిసెర్చ్ లో యంగ్ ప్రొఫెషనల్, జూనియర్ కన్సల్టెంట్ తదితర పోస్టులు
- టాటా మెమోరియల్ సెంటర్ లో సైంటిఫిక్ అసిస్టెంట్, మెడికల్ ఆఫీసర్, సైంటిఫిక్ ఆఫీసర్, జూనియర్ ఇంజినీర్ తదితర పోస్టులు కోల్ కతా - కోల్ ఇండియా లిమిటెడ్ లో మేనేజ్ మెంట్ ట్రెయినీ పోస్టులు
- ఇండియన్ ఆర్మీలో యువ ఇంజినీర్లకు టెక్నికల్ గ్రాడ్యుయేట్ కోర్సు(టీజీసీ-144)లో లెఫ్టినెంట్ పోస్టులు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్స్

## ఉద్యోగాలు :

- ఆంధ్రప్రదేశ్ - కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపల్, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్, రెసిడెన్షియల్ టీచర్స్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ పోస్టులు

## ఇంటర్న్ షిప్పులు:

- బెంగళూరు డి.ఆర్.డి.ఓ - సెంటర్ ఫర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్ లో ఇంటర్న్ షిప్పుల కోసం దరఖాస్తులు

## చరిత్రలో ఈ రోజు మే 29

- టెన్జింగ్ నార్గే మరియు ఎడ్మండ్ హిల్లరీ ఎవరెస్ట్ అధిరోహించిన మొదటి వ్యక్తులుగా రికార్డు సృష్టించారు – 1953
- సవితా అంబేద్కర్ మరణం – 2003
- ఐరాస శాంతిభద్రతల అంతర్జాతీయ దినం
- దారా సింగ్ కుస్తీలో ప్రపంచ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుచుకున్నాడు – 1968
- తెలుగు నేపథ్య గాయని ఉష పుట్టినరోజు – 1980
- భారత మాజీ ప్రధాని చరణ్ సింగ్ మరణం – 1987
- తెలుగు సినిమా దర్శకుడు, నిర్మాత పి.పుల్లయ్య మరణం – 1987

## ఆరోగ్యమిత్ర: మహిళల్లో క్యాన్సర్లు పెరుగుతున్నాయా?



ఒకప్పుడు 60 ఏళ్ళకు పైబడిన వారిలో క్యాన్సర్లు చూస్తే ఇప్పుడు 30 నుంచి 50 మధ్య వయసున్న వారు క్యాన్సర్ వ్యాధికి గురవడం బాధాకరమని గైనకాలజీ ఆంకాలజిస్ట్ డా. సాయి లక్ష్మి దయానా అన్నారు. మహిళల్లో క్యాన్సర్లు పెరుగుతున్నాయా? అనే అంశంపై డాక్టర్ మాట్లాడుతూ మన దేశంలో తంబాకు, పాన్, గుట్కాల మూలంగా, జీవనశైలి, తినే తిండి, తాగే నీరు, పీల్చే గాలి కారణంగా క్యాన్సర్ వ్యాధి పెరుగుతున్నదని పేర్కొన్నారు. చాలా మంది మహిళలు అశ్రద్ధ, భయం, సిగ్గు మూలంగా వారి బాధను వ్యక్తం చేయలేకపోతున్నారని అన్నారు. మన దేశంలో మౌత్, థ్రోట్ క్యాన్సర్ల తరువాత బ్రెస్ట్ క్యాన్సర్లు అధికమంటూ రొమ్ము క్యాన్సర్ లక్షణాలను సమగ్రంగా వివరించారు. సర్వైకల్ క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చని అన్నారు. హెచ్‌పీవీ వైరస్ కారణంగా నోరు, గొంతు, ఊపిరితిత్తుల క్యాన్సర్లు రావచ్చు కాబట్టి వ్యాక్సిన్స్ తీసుకోవడం తప్పనిసరని అన్నారు.

"తన గతాన్ని ఖండించిన వ్యక్తి తన భవిష్యత్తును తిరస్కరించే వ్యక్తిగా మిగిలిపోతాడు. జీవితంలో ఎన్నో తప్పులకు చోటిస్తాడు" - తోబ్రా లెర్నర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# చరిత్రలో ఈ రోజు మే 30

- గోవా కి పూర్తి రాష్ట్ర ప్రతిపత్తి లభించింది – 1987
- తెలుగు చిత్ర దర్శకుడు దాసరి నారాయణరావు మరణం – 2017
- ఎన్.ఎం.జోషి మరణం (స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక కార్యకర్త) – 1955
- ప్రముఖ కవి గుంటూరు శేషేంద్ర శర్మ మరణం – 2007
- ఆంధ్రప్రదేశ్ కు చెందిన ప్రఖ్యాత మిమిక్రీ కళాకారుడు హరికిషన్ జననం – 1963
- ప్రపంచ కప్ ఫుట్‌బాల్ పోటీలు చిలీ లో ప్రారంభమయ్యాయి – 1962
- భారతీయ వ్యాపార సంస్థాపకుడు మరియు వ్యాపారవేత్త నెస్ వాడియా జననం - 1971

## మనోమిత్ర: ఆన్‌లైన్ రిలేషన్‌షిప్స్...యువతకు వరమా? శాపమా?




ఒక వ్యక్తి తనతో ఉన్న మనోభావాలను వేరొకరితో పంచుకోడానికి ప్రస్తుతం ఉన్న సాంకేతికను ఉపయోగించడాన్ని ఆన్‌లైన్ రిలేషన్‌షిప్స్ గా సైకాలజిస్ట్ డా. జవహర్‌లాల్ నెహ్రూ పఠానేని పేర్కొన్నారు. మనోమిత్ర కార్యక్రమంలో “ఆన్‌లైన్ రిలేషన్‌షిప్స్...యువతకు వరమా? శాపమా?” అనే అంశంపై సైకాలజిస్ట్ మాట్లాడుతూ తెలియని వ్యక్తితో తమలోని లోటును పూడ్చుకోడానికి ఆన్‌లైన్ లో బంధాన్ని కొనసాగించడం జరుగుతుందని అన్నారు. వయసురీత్యా జరిగిన కొన్ని మార్పుల దృష్ట్యా తమను గుర్తించాలని, తమకు అండగా నిలబడాలని, తాము చేసే పనిని ప్రోత్సహించాలనే ఆసక్తితో ఆన్‌లైన్ బంధం కొనసాగిస్తారని వివరించారు. కుటుంబ వ్యవస్థలో ఇది జరగకపోవడం కూడా ఇందుకు కారణమని అన్నారు. తల్లిదండ్రులు, సమాజం కొన్ని విషయాలను కట్టడి చేసినపుడు ఆన్‌లైన్ లో వేరొకరు తమకు అనుకూలంగా వ్యవహరించినప్పుడు బంధం బలపడుతుందని అన్నారు. అందుకే విలువలతో కూడిన జీవితాన్ని కొనసాగించాలన్నారు.

“మనం ఎంతగా విభేదించినా, అతని ఆలోచనలను తిరస్కరించడం మన హక్కు కాదు” - ఆలివర్ బౌడెన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## రైతుమిత్ర: పచ్చిరొట్ట ఎరువులు - ఉపయోగాలు



అధిక మొత్తంలో రైతులు రసాయన ఎరువులు వాడడం ద్వారా భూముల్లో సారాంశం తగ్గి ఖర్చు విపరీతంగా పెరుగుతుందని వ్యవసాయ శాస్త్రవేత్త సి. హెచ్. పల్లవి తెలియజేశారు. ఈ వారం టి-సాట్ నెట్వర్క్ నిర్వహించిన వ్యవసాయ ప్రత్యక్ష కార్యక్రమంలో పాల్గొని “పచ్చిరొట్ట ఎరువులు – ఉపయోగాలు” అంశంపై మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువుల ప్రయోజనాలు, నష్టాల గురించి తెలియజేశారు. అలాగే పచ్చిరొట్ట పంటలను ఎలాంటి సమయంలో వేస్తే ఎక్కువ దిగుబడి వస్తుందో వివరించారు. పచ్చిరొట్ట ఎరువులు ఎన్ని రకాలు, వాటికి అనువైన నేల, ఎలాంటి ఎరువులు వాడాలి, విత్తన ఎంపిక యాజమాన్య పద్ధతులు జాగ్రత్తలపై రైతులకు సలహాలు, సూచనలు అందించారు. పచ్చిరొట్ట పంటలను వేయడానికి నేలను ఎలా కలియ దున్నాలో తెలుపుతూ, సాగులో రైతులు గమనించాల్సిన అంశాల గురించి తెలిపారు.

## చరిత్రలో ఈ రోజు మే 31

- ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం
- కమలా దాస్ సురయ్య మరణ వార్షికోత్సవం (కవి, రచయిత) – 2009
- బ్రిటిష్ ఆధిపత్యంలో దక్షిణాఫ్రికా యూనియన్ ఏర్పడింది – 1910
- మొదటి భారత (ఆర్మీ) జట్టు కాంచన్‌జంగా ఎక్కి, మేజర్ ప్రేమ్ చంద్, నాయక్ నిమా దోర్జీ షెర్పా శిఖరాగ్రానికి చేరుకున్నారు – 1977
- తెలుగు సినిమా నటుడు మరియు భారత పార్లమెంటు మాజీ సభ్యుడు సూపర్‌స్టార్ కృష్ణ పుట్టినరోజు – 1943
- స్వాతంత్రోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళిన మొట్టమొదటి ఆంధ్ర మహిళ దువ్వూరి సుబ్బమ్మ మరణం - 1964




“జ్ఞానం ఉత్తమమైనది. ప్రతీదీ తెలుసుకోవలసిన అవసరం లేదు, ఎందుకంటే అది చాలా ప్రమాదకరమైనది” - గార్త్ నిక్స్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

| ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో | ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో |
|---|---|
| జూన్ 01st Rythumithra<br>04:00PM – 05:00PM<br><br>జూన్ 04th MANO MITHRA<br>04:00PM – 05:00PM<br><br>జూన్ 05th Aarogya Mithra<br>04:00PM – 05:00PM<br><br>జూన్ 06th Vyavasayam<br>04:00PM – 05:00PM |  |

"జ్ఞానం ఆత్మ యొక్క ఆహారం" - ప్లేటో

All Rights Reserved. Copy-

## ప్రత్యేక ప్రసారాలు: నిపుణ

జూన్ 02nd Horticulture

04:00PM – 05:00PM

జూన్ 03rd Saagu Chattalu

04:00PM – 05:00PM

జూన్ 01 నుంచి జూన్ 07 వరకు

VYAVASAYAM SPECIAL 05:00AM – 06:00AM

జూన్ 01 నుంచి జూన్ 07 వరకు

NEET 2026

06:00AM – 07:00AM 07:00AM – 08:00AM

జూన్ 01 నుంచి జూన్ 07 వరకు

OSMANIA UNIVERSITY 08:30AM – 10:00AM

జూన్ 07th

Spoorthy 11:00AM – 12:00PM

జూన్ 01 నుంచి జూన్ 07 వరకు

GS FOR ALL COMPETITIVE EXAMS

12:00PM – 01:00PM 03:00PM – 04:00PM

## ప్రత్యేక ప్రసారాలు: విద్య

జూన్ 01 నుంచి జూన్ 07 వరకు

RAILWAY RECRUITMENT BOARD

06:00 AM to 07:00 AM 07:00 AM to 08:00 AM

జూన్ 01 నుంచి జూన్ 07 వరకు

TG TET 2026

08:00 AM – 09:00 AM 09:00 AM – 10:00 AM

జూన్ 07th

AAROGYAMITHRA 11:00AM - 12:00PM

జూన్ 07th

MANOMITHRA

12:00PM – 01:00PM

జూన్ 01 నుంచి జూన్ 07 వరకు

DR. BROAU

01:00PM – 02:00PM

జూన్ 01 నుంచి జూన్ 07 వరకు

CURRENT AFFAIRS

02:30PM – 03:00PM



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| జూన్ 01 నుంచి జూన్ 07 వరకు<br>CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM | జూన్ 01 నుంచి జూన్ 07 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>05:00PM - 06:00PM<br>08:00PM - 09:00PM |
| జూన్ 01 నుంచి జూన్ 07 వరకు<br>DR. BRAOU 02:00PM – 03:00PM | జూన్ 01 నుంచి జూన్ 07 వరకు<br>NEET 2026<br>06:00PM – 07:00PM<br>07:00PM – 08:00PM |
| జూన్ 01 నుంచి జూన్ 07 వరకు<br>TG TET 2026<br>07:00PM – 08:00PM 08:00PM – 09:00PM | జూన్ 01 నుంచి జూన్ 07 వరకు<br>OSMANIA UNIVERSITY<br>10:00PM – 11:30PM |
| జూన్ 01 నుంచి జూన్ 07 వరకు<br>RAILWAY RECRUITMENT BOARD<br>09:00 PM to 10:00 PM<br>10:00 PM to 11:00 PM | జూన్ 01st<br>Spoorthy<br>07:00PM – 08:00PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe
LIKE US ON facebook
Follow us on X
https://www.youtube.com/tsatnetwork
https://www.facebook.com/tsatnetwork
https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET